నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,7 నవంబర్ 2024


# మంత్రి సుభాష్‌కు సీఎం చంద్రబాబు ప్రశంసలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్ :** మన మంచి కోరే వారే మనల్ని గద్దిస్తారు ప్రేమిస్తారు, వారే మన నిజమైన ఆప్తులు అని సీఎం చంద్రబాబు మరోసారి నిరూపించారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రావయ్య సుభాష్ స్వల్ప కాలంలో వాటర్ నమోదు శాతాన్ని 90% దాటించి యువ నాయకుల సత్తా చూపించావు. అలా కసిగా పనిచేయాలి అంటూ ప్రోత్సహించారు. ఇదే దూకుడుతో పనిచేస్తే నీకు మంచి భవిష్యత్తు ఉంటుంది అంటూ చంద్రబాబు కితాబు ఇచ్చారు. మంత్రివర్గంలో యువతకు ప్రాధాన్యత ఇచ్చింది కూడా అందుకే అంటూ ప్రశంసించారు. మంత్రి సుభాష్ రామచంద్రపురం నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సీఎం దృష్టికి వివరించారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబు స్పందిస్తూ రామచంద్రపురం నియోజవర్గంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, స్వల్ప కాలంలో ఊహించని రీతిలో వాటర్ నమోదు 90 శాతం పైగా పెంచేందుకు కృషి చేసిన మంత్రి సుభాష్ ను అభినందించారని, యువకులైన మీలో ఉత్సాహం నింపేందుకు బాధ్యత గల సీఎంగా నా ప్రోత్సాహం, సహకారం, అవసరమైతే అప్పుడప్పుడు గద్దింపులు కూడా ఉంటాయని చమత్కరించారని ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమం ప్రజలకు తెలిసేలా ప్రజా ప్రతినిధులు అంతా సమిష్టిగా కృషి చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారని మంత్రి సుభాష్ తెలిపారు.

# తూర్పు,పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక షెడ్యూల్ విడుదల



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** తూర్పు,పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించిన దృష్ట్యా జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పత్రికా విలేకరుల సమావేశంలో సంబంధిత వివరాలను మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసిందన్నారు. నవంబరు 11న ఎన్నికల నోటిఫికేషన్ జారీ అవుతుందన్నారు. అదే రోజునుంచి నవంబరు 18 వరకు నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. ఈనెల 19 వ తారీఖున నామినేషన్లు పరిశీలన ఉంటుందని,21వ తారీఖున నామినేషన్లు ఉపసంహరణ చేసుకోవచ్చునని ఆయన తెలిపారు.డిశంబరు 5న పోలింగ్, డిశంబరు 9న ఓట్లలెక్కింపు ఉంటుందన్నారు. ఈ దృష్ట్యా తూర్పు, పశ్చిమ గోదావరి ఉమ్మడి జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఎన్నికల కోడ్ ఆఫ్ కాండాక్ట్‌ను (ఎంసిసి) అమలు చేయడం జరుగుతుందన్నారు. కాకినాడ జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా ఉంటారని, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లుగా కాకినాడ డిఆర్‌ఓ, తూర్పుగోదావరి జిల్లా డిఆర్‌ఓ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఆర్‌ఓ, పశ్చిమగోదావరి జిల్లా డిఆర్‌ఓ, ఏలూరు జిల్లా డీఆర్వోలు వ్యవహరిస్తారని తెలిపారు. ఉమ్మడి తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాలో 113 మండలాలలో మొత్తం 16,316 మంది ఓటర్లు ఉన్నారని అందులో పురుషులు 9,674 మంది, స్త్రీలు 6,642 మంది ఉన్నారని, 116 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 11 మండలాలలో 12 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని 614 మంది ఓటర్లు ఉన్నారని, తూర్పుగోదావరి జిల్లాలో 19 మండలాలలో 20 పోలింగ్ కేంద్రాలు, 2,893 మంది ఓటర్లు; ఏలూరు జిల్లాలో 20 మండలాలలో 20 పోలింగ్ కేంద్రాలు, 2605 మంది ఓటర్లు; కాకినాడ జిల్లాలో 21 మండలాలలో 22 పోలింగ్ కేంద్రాలు, 3,333 మంది ఓటర్లు; డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 22 మండలాలలో 22 పోలింగ్ కేంద్రాలు, 3,209 మంది ఓటర్లు; పశ్చిమగోదావరి జిల్లాలో 20 మండలాలలో 20 పోలింగ్ కేంద్రాలు, 3,662 మంది ఓటర్లు ఉన్నారని ఆయన తెలిపారు. ఈనెల 11వ తేదీ నుండి 18వ తేదీ వరకు కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని కోర్టు హాలులో ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. టీచర్ ఎమ్మెల్సీకి సంబంధించిన ఫైనల్ ఓటర్ల జాబితాను ప్రచురించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, సబ్ కలెక్టర్ కార్యాలయాలు, ఆర్డిఓ కార్యాలయాలు, తాసిల్దార్, ఎంపీడీవో, మున్సిపల్, ఎంఈఓ, పోలింగ్ స్టేషన్లో బుధవారం నుంచి హార్డ్ కాపీ, సాఫ్ట్ కాపీ ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఉమ్మడి తూర్పుగోదావరి - పశ్చిమగోదావరి జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్లుగా ఈనెల ఆరో తేదీ వరకు నమోదు చేసుకున్న వారి జాబితా ఈనెల 23వ తేదీన ప్రచురించే డ్రాఫ్ట్ పబ్లికేషన్‌లో వారి పేర్లు ఉంటాయని తెలిపారు. ఈనెల ఏడో తేదీ నుండి 23వ తేదీ వరకు ఓటరుగా నమోదు చేసుకున్నవారి పేర్లు డిసెంబర్ 30వ తేదీన ప్రచురించే ఫైనల్ పబ్లికేషన్ లో కనిపిస్తాయని తెలిపారు. ఎవరైనా ఓటు నమోదు చేసుకొనక పోయినట్లయితే ఈనెల 23 వరకు నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. 1-11-2024 కి మూడు సంవత్సరాల ముందు డిగ్రీ పూర్తి చేసిన వారు గ్రాడ్యుయేట్ ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చని, 15 సంవత్సరాల స్టడీ కంప్లీట్ చేసి ఉండాలని ఆయన తెలిపారు. ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలో ఇప్పటివరకు 1,74,772 మంది ఓటర్లు నమోదు అయ్యారని ఆయన తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 12 పోలింగ్ కేంద్రాలు, తూర్పుగోదావరి జిల్లాలో 61 పోలింగ్ కేంద్రాలు, ఏలూరు జిల్లాలో 45 పోలింగ్ కేంద్రాలు, కాకినాడ జిల్లాలో 63 పోలింగ్ కేంద్రాలు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 53 పోలింగ్ కేంద్రాలు, పశ్చిమగోదావరి జిల్లాలో 65 పోలింగ్ కేంద్రాలు మొత్తం 299 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పట్టభద్రులు ఎవరైనా తమ ఓటు నమోదు చేసుకోక పోయినట్లయితే ఈనెల 23వ తేదీ వరకు నమోదు చేసుకోవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి సూచించారు.ఈ పత్రికా విలేకరుల సమావేశంలో డిఆర్‌ఓ జె.వెంకట్రావు, ఎన్నికల సెక్షన్ సూపరిన్డెంట్ జగన్నాథ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ,ఆప్యాయతకు దూరమైన వృద్ధులకు చేయూత నివ్వడం అభినందనీయం



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** ఆదరణ,ఆప్యాయతకు దూరమైన వృద్ధులకు చేయూతను అందించడం అభినందనీయమని కొవ్వూరు డిఎస్పీ జి.దేవకుమార్ అన్నారు. కొవ్వూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వాత్సల్య వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు,బియ్యం,నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఎస్పి జి. దేవకుమార్ వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ పాత్రికేయులు గంధం పూజ్య నరసింహ బాపూజీ జ్ఞాపకార్థం కొవ్వూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు సేవ చేయడం అభినందనీయమన్నారు. వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు సేవలు చేస్తున్న నిర్వాహకుల సేవ మరువరాని అన్నారు. ఆశ్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్లా స్వామి నాయుడు, సీనియర్ పాత్రికేయులు పొన్నాడ సుబ్రహ్మణ్యం,జీవివి సత్యనారాయణ,ఈనాడు శర్మ,కట్ట దేవదాస్, అబ్దుల్ సూర్య ప్రకాష్, నందూరి ప్రసాద్, జి.ఎర్రన్న, బోనగిరి అయ్యప్ప, గరగ ప్రసాద్, రేలంగిరి హరి,సందీప్, ఆర్యవైశ్య సంఘ నాయకులు మద్దుల సత్యనారాయణ, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ నాయకులు పోకల రవి, గెల్లా రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** సాధారణంగా గర్భిణికి బిడ్డ పుడితే రెండు కేజీల నుండి మూడు కేజీల వరకు పుడతారు.కానీ దానికి భిన్నంగా 5 కేజీ బరువుతో బిడ్డ పుట్టడంతో ఆశ్చర్యం కలిగించింది.కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతం చేశారు. రావులపాలెంకు చెందిన కాయల తబిత జ్యోతి అనే నిండు గర్భిణీ ని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పరీక్షించి ఉమ్మనీరు ఎక్కువగా ఉండడం,స్థూలకాయంతో ఉండడంతో పాటు గర్భంలో పెరుగుతున్న బిడ్డ బరువు ఎక్కువగా ఉన్నట్లు నిర్ధారించారు.వెంటనే ఆపరేషన్ చేయాలని కుటుంబ సభ్యులకు తెలియజేశారు.కుటుంబ సభ్యుల అంగీకారంతో ప్రసూతి వైద్యురాలు డా.అన్నపూర్ణ,డా.ఎన్.దుర్గా కుమారి,డా.కే.లత మరియు మత్తు వైద్యులు డా.వీరబాబు,నర్సింగ్ సిబ్బంది తో కలసి ఈ ఆపరేషన్ బుధవారం విజయవంతంగా చేసి దాదాపు 5 కేజీలు బరువుగల బిడ్డను సురక్షితంగా బయటికి తీశారు.అనంతరం తల్లి,బిడ్డ క్షేమంగా ఉన్నట్లు ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా.జి.దుర్గా ప్రసాద్ తెలిపారు.

## రౌతులపూడిలో "ఉల్లాస్ " పథకం శిక్షణ తరగతులు




**రౌతులపూడి, మేజర్ న్యూస్ :** రౌతులపూడి మండల పరిషత్ కార్యాలయం నందు ఉల్లాస్ శిక్షణ పథకం (వయోజన విద్య) తరగతులు ఎండిఓ గరగ శివరామకృష్ణయ్య ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డ్వాక్రా సంఘ మహిళా సభ్యురాలు మండల గ్రామాల నుంచి హాజరయ్యారు.ఎండిఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పెద్దలకు చదువు నేర్పు రాయడం చదవడం ఉల్లస్ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. జిల్లా స్థాయి శిక్షకులకు శిక్షణ ఇవ్వడం వాలంటరీ టీచర్లనే ట్రైన్లుగా తయారు చేయడం జరుగుతుందన్నారు.ఉల్లాస్ పథకం గురించి తెలుసుకోవడం,పెద్దలకు ఎలా బోధించాలో నేర్చుకోవడం,స్పష్టంగా కమ్యూనికేట్ చేయడం,సంస్కృతిని ఎలా గౌరవించడం,పురోగతిని క్రమంగా పరిశీలించడం,ట్రైనర్లు చేయవలసిన విధులు అన్నారు.శిక్షకుల మధ్య టీం వర్క్‌ను ప్రోత్సహించి,మంచి నాయకత్వం ప్రదర్శించడం,నిరంతరం పెద్దలకు,పేదలకు సాయం చేయడం వారికి మార్గదర్శికంగా ఉండలన్నారు.గ్రామాలలో నిరక్షరాస్యులను,అక్షరాస్యులుగా చేయటం, మంచి శిక్షకులకు శిక్షణ ఇవ్వడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని ఏపీఎం.నాగమణి తెలిపారు.పెద్దల విద్య విజయవంతం కావడానికి మనమంతా కలిసి పని చేద్దామని యం.ఈ ఓ.గాడి కొండబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీశ్రీనివాస్,వాలంటీర్ టీచర్లు సిబ్బంది, ఐసిడిఎస్ మరియు,సెర్ప్ సిబ్బంది,సీసీలు హాజరయ్యారు.

## నిర్దేశించిన లక్ష్యలకు అనుగుణంగా

# వివిధ రెవిన్యూ అంశాలపై ప్రగతి కనబరచాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిర్దేశించిన లక్ష్యలకు అనుగుణంగా వివిధ రెవిన్యూ అంశాలపై ప్రగతి కనబరిచేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ కమిషనర్ భావన ఇతర అధికారులతో కలిసి.. రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో సమావేశం నిర్వహించారు. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి తిసుకున్న చర్యలు, నగర వనం, స్మశాన వాటికలు డంపింగ్ యార్డ్స్, జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ పనులు, ఉపాధ్యాయ, పట్ట భద్రులు ఎమ్మెల్సీ, సాగు నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు, ఎన్నికల ప్రక్రియ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్.. క్షేత్రస్థాయి అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. జిల్లాలో త్వరలో జరగనున్న సాగునీటి సంఘాల ఎన్నికలు, ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఓటర్ల నమోదు, జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఎన్నికల కోడ్ అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో రెవెన్యూ విషయాలపై అందిన అర్జీలపై శ్రద్ధ వహించి అర్జీదారులకు శాశ్వత పరిష్కారం అందించాలన్నారు. నగర వనం, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు ఏర్పాటుకు ప్రభుత్వ భూముల గుర్తింపు, జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ పనులకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పనులలో పురోగతి కనబరచాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దీపావళి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందించిన దీపం-2 పథకం అర్హతలపై లబ్ధిదారుల విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీమణి, ఎన్‌ఎచ్ఏఐ పీడీ బెనర్జీ, ఏపీఐఐసీ జెడ్ఎం ఏ.రమణారెడ్డి, రోడ్డు భవనాలు, ఇరిగేషన్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## కాలిన గాయాలతో వైద్యం పొందుతున్న మహిళల మృతి

- ఎస్సై చిన్నబాబు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని వాతంగి గ్రామానికి చెందిన గుర్రపల్లి సరస్వతి( 55) కాకినాడ జిజిహెచ్‌లో వైద్యం పొందుతూ మంగళవారం అర్ధరాత్రి మృతి చెందినట్లు జడ్డంగి ఎస్ ఐ చిన్న బాబు తెలిపారు. దీపావళి రోజున సరస్వతి తనకిరాణా షాపులో దీపాలు వెలిగించి ప్రమాదవశాత్తు చీరకు దీపం అంటుకోవడంతో ఒళ్ళంతా తీవ్రగాయలయ్యాయి. వైద్య నిమిత్తం స్థానిక పి హెచ్ సికి అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. ఈ క్రమంలో వైద్యం పొందుతూ సరస్వతి మృతి చెందడం జరిగిందన్నారు. పీఎం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని ఎస్ ఐ చిన్న బాబు తెలిపారు.

## జల ఉత్సవ్ కార్యక్రమంపై ప్రతిజ్ఞ ర్యాలీ



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** జల ఉత్సవ్ కార్యక్రమం పై ప్రజా ప్రతినిధులు అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ, ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాఏ ఏపీఓ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 6 నుండి 20 వరకు జల ఉత్సవ్ కార్యక్రమాలు నిర్వహించి దీనిపై ప్రతి ఒక్కరికి అవేర్నెస్ కల్పించడం జరుగుతుందన్నారు. నీటి పొదుపు, నీటి భద్రత పై ప్రతి ఇంటికి, గ్రామస్తులకు, విద్యార్థులకు అవగాహనన కల్పించాలనేది కేంద్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశం అన్నారు. 6న సమావేశం చర్చించడం, ర్యాలీ ప్రతిజ్ఞ,7న మంచినీటి ట్యాంకులు శుభ్రపరచుట, ఇంకుడు గుంటలు గుర్తించడం, మేడ పైన పడిన వర్షపు నీటిని భూములోకి ఇంకనివ్వడం, 11న జల ఉత్సవం, 12న నీటి టెస్టింగ్, వాటర్ బడ్జెట్, ప్రజలకు అందుతున్ననీరు, ఎంత నీరు అవసరం, 13న వాటర్ లీకేజ్ గుర్తించడం, ఎస్ హెచ్ జి సంఘాలకు నీటి భద్రత మీద శిక్షణ, 14న నీటి సంరక్షణ,కట్టడాలు నిర్మాణాలు, పరిశుభ్రత, మొక్కల నాటే కార్యక్రమం, 15న సోప్ ఫిట్ గ్రౌండింగ్ చేయడం, 18న విద్యార్థులకు పోటీలు నిర్వహించడం, వ్యాస రచన పోటీలు, 20న బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి పి గోము వెంకటలక్ష్మి, జడ్పిటిసి వడుగుల జ్యోతి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి రత్నం రాజు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# ఐక్యరాజ్యసమితి సమావేశంలో పాల్గొన్న

## కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



కాకినాడ, మేజర్ న్యూస్ : అమెరికాలో న్యూయార్క్ నందు జరుగుతున్న 79వ ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో పాల్గొనేందుకు వివిధ దేశాలకు చెందిన యువ ఎంపీలను సమితి ప్రతినిధులు ఆహ్వానిస్తారు. ఇందులో భాగంగా ఈ ఏడాది జరగనున్న 79వ సమావేశాలకు భారతదేశం నుండి 9 మంది ఎంపీలను ఆహ్వానించగా, అందులో కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌కు అవకాశం దక్కింది, అలాగే ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ నుండి ఎంపికైన మొట్టమొదటి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కావడం గమనార్హం. గడిచిన ఎన్నికల్లో కాకినాడ నుండి భారీ మెజారిటీతో ఎన్నికైన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ దక్షిణ భారతదేశం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలలో పిన్న వయస్కుడు. ప్రతిష్టాత్మక ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో పాల్గొనే అవకాశం దక్కించుకున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌ను కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో పాల్గొనడం గర్వంగా ఉందని, సమావేశాల్లో పాల్గొంటున్న మేధావుల సూచనలు, సలహాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే రాజకీయంగా అన్ని విధాల ప్రోత్సహించి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# సూపర్ బజార్ విస్తరణకు చర్యలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడలో ప్రతిష్టాత్మక సూపర్ బజార్ విస్తరణలో భాగంగా కాకినాడ రైతు బజార్లో ఉన్న స్టాల్‌ను తిరిగి పునరుద్ధరించేందుకు, డైరీ ఫారం సెంటర్, అలాగే జగన్నాధపురంలో మరో స్టాళ్ళను తెరిచేందుకు సమావేశం నిర్ణయించినట్లు సూపర్ బజార్ చైర్మన్ ప్రెసింగి ఆదినారాయణ తెలిపారు. బుధవారం సూపర్ బజార్ పాలకవర్గ సమావేశం ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ ఆదినారాయణ మాట్లాడుతూ సూపర్ బజార్ ఫార్మసీ స్టోర్ వద్ద ఒక డాక్టర్ను ఉంచి తమ సహకార వినియోగదారులు ఆరోగ్య సేవ చేసేందుకు, కాకినాడ ప్రజల ఆరోగ్యంగా ఉండేందుకు శుద్ధమైన మంచినీటిని సరఫరా చేసేందుకు నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే మెయిన్ రోడ్లో ఉన్న సూపర్ బజార్ సముదాయానికి దుకాణదారులు లిఫ్ట్ ఏర్పాటు చేయాలని కోరారని దాన్ని వేసేందుకు తీర్మానించామన్నారు. వ్యాపార పోటీని తట్టుకునే విధంగా లాభాలను పెంచేందుకు కృషి చేస్తానని చైర్మన్ ఆదినారాయణ తెలిపారు.ఈ సమావేశంలో సీఈవో వి.శివాజీ గణేష్, వైస్ చైర్మన్ వరిపల్లి కృష్ణవేణి, డైరెక్టర్లు మన్నే నాగేశ్వరరావు, యాళ్ల పట్టాభిరామయ్య, బత్తిన పైడిరాజు, ముమ్మిడి పవన్ కుమార్, డివివి ప్రసాద్, బి.బాలకృష్ణ, డి.వి. ఆదినారాయణ పాల్గొన్నారు.

## జగన్మోహిని కేశవస్వామి అన్నదాన ట్రస్ట్‌కు విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి అన్న దాన ట్రస్ట్‌కు బుధవారం కడపకు చెందిన మేధా రాకేష్ రెడ్డి, దీప్తి దంపతులు రూ.20,116లు ఆన్‌లైన్ ద్వారా విరాళంగా పంపించినారు. వీరు ఇదివరలో కూడా అన్నదానం నిమిత్తం విరాళాలు ఇచ్చియున్నారు. దాతకు శ్రీ స్వామివారి ఫోటో, చరిత్ర పుస్తకం పోస్టు ద్వారా పంపినట్లు కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణమూర్తి తెలిపారు.

## ఎన్నికల కోడ్ అమలుతో సర్వ సభ్య సమావేశం వాయిదా



- ఏఓ రత్న రాజు

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున బుధవారం నిర్వహించాల్సిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం వాయిదా పడినట్లు అడ్మినిస్ట్రేటివ్ అధికారి రత్న రాజు తెలిపారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన జరగవలసిన సమావేశానికి, జడ్పిటిసి వడుగుల జ్యోతి, ఎంపీటీసీలు, సర్పంచులు విషయం తెలుసుకొని ఆవేదనతో వెళ్లిపోయారు.

# వెంకన్న హుండీ ఆదాయం రూ.1 కోటి 8 లక్షలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. 33 రోజుల కాలానికి రూ.1,08,34,107లు, బంగారం 14 గ్రాములు, వెండి 700 గ్రాములు, పలు దేశాల విదేశీ కరెన్సీ నోట్లు సమకూరింది. క్షేత్రపాలకుడు శ్రీ విశ్వేశ్వర స్వామివారి ఆలయ హుండీ ఆదాయం రూ.3,06,490లు సమకూరింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, పర్యవేక్షణాధికారులుగా ఈవో లు ఎన్.వి.ఎన్.ఎస్.వి. ప్రసాద్ రాజు, బి.కిరణ్, అర్చకస్వాములు, గ్రామస్థులు, పోలీసులు, శ్రీవారి సేవకులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో వివిధ సమస్యలకు సంబంధించి గ్రీవెన్స్‌లో వచ్చిన సమస్యలపై వినతులు పూర్తిస్థాయిలో పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక ఐటీడీఏ సమావేశం హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన సమస్యల దరఖాస్తులను పరిష్కరించేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారం వివిధ శాఖలకు సంబంధించిన అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ, ఐటీడీఏ ఏపీవో జనరల్ డి.ఎన్.వి.రమణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ప్రతీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు (పి.జి.ఆర్.యస్.) వచ్చిన సమస్యల దరఖాస్తులు ఆన్లైన్లో అప్లోడ్ చేసినవాటిని 24 గంటల్లో సంబంధిత అధికారులు ఆన్లైన్లో వచ్చిన వాటిని ఓపెన్ చేసి పరిశీలించాలని ఆయన అన్నారు. ప్రతీ సమస్యకు సంబంధించిన దరఖాస్తులను ఆన్లైన్లో అప్లోడ్ చేయుటకు ఆధార్ కార్డ్, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని ఆయన అన్నారు. సమస్యల దరఖాస్తులు వచ్చిన వాటిని నిబంధనలు ప్రకారం పరిష్కరించాలని అదేవిధంగా పరిష్కారం కానివి ఎందుకు పరిష్కరించలేదు సంబంధిత దరఖాస్తుదారునికి ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆయన అన్నారు. ఒక్కసారి వచ్చిన సమస్యల దరఖాస్తులు రెండోసారి



రాకుండా నిబంధనలు ప్రకారం సమస్యలు పరిష్కరించాలని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులను ఆయన తెలియజేయడం జరిగింది. ఏజెన్సీలోని సమస్యల పరిష్కరించే విధంగా తాసిల్దార్లు, ఎంపీడీవోలు తో ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రాజెక్ట్ మోనిటరింగ్ యూనిట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇకనుండి ఏజెన్సీలోని గిరిజన గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ గ్రీవెన్స్‌లో వచ్చిన సమస్యలని ప్రభుత్వ నిబంధన ప్రకారం పూర్తిస్థాయిలో పరిశీలించి సమస్యల పరిష్కరించే బాధ్యత అందరిపై ఉందని ఆమె అన్నారు. మన స్థాయిలో ఉన్న సమస్యలని మనమే పరిష్కరించాలని ఆమె అన్నారు. ఇక్కడ పరిష్కారం కాని సమస్యలు జిల్లా కలెక్టర్ స్థాయిలో పరిష్కారం కొరకు సమస్యలు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కరించిన సమస్యల దరఖాస్తులు, పరిష్కారం కాని దరఖాస్తులు ఏ విధంగా అప్లోడ్ చేయాలో ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది పూర్తిస్థాయిలో అవగాహనతో ఉండాలని ఆమె అన్నారు.

తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలకు సంబంధించిన శాసనమండలి సభ్యుల ఎన్నికలకు మోడల్ కండక్ట్ కోడ్ ఈనెల 5వ తారీఖు నుండి అమలులోనికి రావడం జరిగిందని ఆమె తెలిపారు. వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన విగ్రహాలకు ఆయా పార్టీలకు సంబంధించిన ప్రతినిధులతోవిగ్రహాలు కనబడకుండా మూసివేయాలని అన్ని మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలను సబ్‌కలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్ రాజ్, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, పీహెచ్ఓ చిట్టిబాబు, ఉపాధి హామీ పథకం ఏపీడి జి.శ్రీనివాసరావు, ఏడిఏ లు సి.హె.చ్.కె.వి.చౌదరి, పిఏఓ యల్.రాంబాబు, కె.సావిత్రి, సిడిపిఓ సంధ్యారాణి, వెలుగు డిపిఎం అపర్ణ, తాసిల్దార్‌లు కె.సత్యనారాయణ, సి.హెచ్.శ్రీనివాసరావు, టి.రామకృష్ణ, బాలాజీ, సబ్ కలెక్టర్ ఆఫీస్ కార్యాలయ పరిపాలన అధికారి లక్ష్మీ రమణి, ఎంపీడీవోలు యస్.శ్రీనివాసరావు, విశ్వనాథ్, ఎం.బాపనదొర, యాదగిరి ఈశ్వరరావు, రామకృష్ణ, డిఇలు గాబ్రియేలు, సాయి సతీష్, మల్లికార్జునరావు, శ్రీనివాసరావు, పి.వెంకటరమణ, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీషర్‌మెన్ సొసైటి ఎన్నికలు ఏకగ్రీవం



పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ : పెద్దాపురం మండల పరిధిలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఫీషరీష్ అధికారి కె.కరుణాకరరావు సూచనలమేరకుమండలంలోని కట్టమూరు, వాలుతిమ్మాపురం మత్స్యకార సొసైటీలకు ఎన్నికల అధికారుల సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. కట్టమూరు మత్స్య సహకార సంఘం అధ్యక్షులుగా కాదా సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా బల్ల పెద్దరాజు, సెక్రటరీగా పెంకే అప్పారావు, వాలుతిమ్మాపురం మత్స్య సహకార సంఘం అధ్యక్షులుగా రేలంగి నానిబాబు, ఉపధ్యక్షులుగా ఉరదాసు చల్లారావు, సెక్రటరీగా బూసి సూర్యచంద్రలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా జి.గోపి(ఎఫ్.డి.ఓ తాళ్ళరేవు), కె.శ్రీరామకృష్ణ (ఎఫ్.డి.ఓ,ఉప్పాడ)లు వ్యవహరించారు. ఈఎన్నికలలో మత్స్య సహకార సంఘ సభ్యులు, మత్స్య శాఖ సిబ్బంది పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఈవ్ టీజింగ్‌పై విద్యార్థులకు అవగాహన




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్.పి. విక్రాంత్ పాటిల్, డి.ఎస్.పి. శ్రీహరిరాజు ఆదేశాల మేరకు పెద్దాపురం ఎస్సై వి.మౌనిక బుధవారం పెద్దాపురం పట్టణంలోని పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు తదితర ప్రాంతాలలో తిరుగుతూ ఈవ్ టీజింగ్‌పై మహిళలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఏ విధమైన సహకారం కావలసిన డయల్ 112 / 100 నెంబరుకు కాల్ చేయాలని ఏ సమయంలోనైనా, ఏ ప్రాంతంలో అయినా, ఈ నెంబర్లకు ఫోన్ చేసిన వెంటనే పోలీస్ సహకారం పొందవచ్చునని ఎస్సై మౌనిక తెలిపారు. అలాగే పాఠశాల విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఫోక్సో చట్టాలు, రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రెడ్డి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికై రీ సర్వే గ్రామ సభలు




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** భూ సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, టిడిపి నాయకులు కొమ్మిరెడ్డి బుజ్జి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తుందని, రైతులందరూ ఈ గ్రామ సభలలో పాల్గొని, భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్ కాంతారావు, మండల సర్వేయర్ సామోరులు మాట్లాడుతూ తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి ఆదేశాల మేరకు, రీ సర్వే ప్రాజెక్ట్‌లో భాగంగా సర్వే పూర్తి అయిన గ్రామాలలో ఈ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, రైతులు అభ్యంతరాలు ఉంటే తెలపాలని కోరారు. ఈ గ్రామ సభకు ఒక అర్జీ వచ్చినట్లు సర్వేయర్ సామోరు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గోపు చంద్రశేఖరరావు, జనసేన నాయకులు కొమ్మిరెడ్డి బాబ్జీ, గ్రామ టిడిపి అధ్యక్షులు బొంగులూరి శ్రీనివాసరావు, కూటమి నాయకులు, వీఆర్వో సతీష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రత్నగిరి ప్రదక్షణకు తరలిరండి..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** అన్నవర దేవస్థానం చైర్మన్ ఐ వి రోహిత్, ఈవో రామచంద్ర మోహన్ ఆదేశం మేరకు. ఏలేశ్వరం అనంతలక్ష్మి సమేత శ్రీసత్యనారాయణ స్వామివారి గుడివద్ద 18 రోజులు సత్యదీక్ష. ధరించిన భక్తులకి ఆలయంవద్ద స్వామివారికి అభిషేకం.పూజ అయిన తర్వాత అర్చకులు పొన్నూరు సత్యనారాయణ ఆచార్య నరసింహఆచార్య సత్యస్వామికి మాలాధారణం చేశారు. ఈ నెల 13.తేదీన అన్నవరంస్వామి వారి తెప్పోత్సవం 15 తేదీన స్వామివారి గిరిప్రదక్షిణలో సత్య స్వాములుభక్తులు పాల్గొనాలని స్వామివారి ఆశీస్సులు పొందాలని సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు భక్తులకు వివరించారు. అయ్యప్ప స్వాములు. బదిరెడ్డిగోపి సత్యస్వాములు బూరుగుపూడి, చిన్నఏలూరు, లింగంపర్తి, ప్రత్తిపాడు చుట్టుపక్కల భక్తులు 82 మంది భక్తులు సత్య దీక్ష ధరించారు. ఈ కార్యక్రమంలో స్వామి భక్తులు పొట్టసత్యనారాయణ. ఉల్లూరి త్రిమూర్తులు వట్టూరి అమ్మోజి . పసుపులేటి అర్జునరావు సూర్య కుమారి, నామాల శీను, దాడిశెట్టి శేషగిరి అశోక్. శివగోపాలకృష్ణ లతోపాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.


## ఏజెన్సీలో 8వ తేదీన విద్యుత్ సరఫరా నిలిపవేత



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో ఈనెల 8వ తేదీన విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. ఈనెల 8వ తేదీ శుక్రవారం 220/33కెవి రంపచోడవరం సబ్ స్టేషన్‌లో వార్షిక మరమ్మతుల కారణంతోపాటు విద్యుత్ లైన్లకు దగ్గరగా ఉన్న చెట్లు కొమ్మలు నరుకుతున్న కారణంగా రంపచోడవరం, మారేడుమిల్లి, గంగవరం, దేవీపట్నం, అడ్డతీగల, వై.రామవరం, రాజవొమ్మంగి మండలాలు పరిధిలోని గిరిజన గ్రామాలకు ఆరోజు ఉదయం 09.00 గంటలు నుండి మధ్యాహ్నం 03.00 గంటలు వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, కాబట్టి ఏజెన్సీ ప్రాంతంలోని విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.గాబ్రియేల్ విజ్ఞప్తి చేశారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- పిహెచ్ సి తనిఖీలో ఐటీడీఏ పీవో సింహాచలం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి, వ్యాధులకు ఉచిత మందులు అందజేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సంబంధిత వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం రంపచోడవరం మండలంలో వాడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, నిమ్మలపాలెం చెరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, బోలగొండ గ్రామ సచివాలయ కార్యాలయాన్ని ప్రాజెక్ట్ అధికారి పర్యటించి పరిశీలించడం జరిగింది. ముందుగా వాడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమంది వైద్యాధికారులు ఉన్నది, ఎంతమంది సిబ్బంది ఉన్నది, ప్రతిరోజు సుమారు అవుట్ పేషెంట్లు ఎంతమంది వస్తున్నారు, ఈ పీహెచ్సీ పరిధిలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది ఆయన ఆరా తీశారు.

ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆసుపత్రికి వచ్చిన రోగులకు వైద్య సేవలు అందించే విధంగా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. గర్భిణీ స్త్రీలకు ఎప్పటికప్పుడు రక్తహీనత లేకుండా వైద్యపరీక్షలు నిర్వహించాలని అదేవిధంగా వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వివిధ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు నిబంధన ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన అన్నారు. అనంతరం నిమ్మలపాలెం చెరువు ప్రాథమిక ప్రాజెక్ట్ అధికారి పరిశీలించి ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది, ఎంతమంది విద్యార్థులు ఉన్నది ఆయన ఆరా తీశారు. ప్రభుత్వం నిబంధన ప్రకారం మధ్యాహ్న భోజన పథకం పక్కాగా అమలు చేయాలని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలని ఆయన అన్నారు. అదేవిధంగా బోలగొండ గ్రామ సచివాలయాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. ఈ సచివాలయంలో ఎంతమంది సిబ్బంది ఉన్నది అదేవిధంగా ఈ సచివాలయం ద్వారా ప్రజలకు ఏఏ సేవలు అందించుచున్నది ఆరా తీశారు. సచివాలయానికి ఉదయం సకాలంలో హాజరుకావాలని అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆయన అన్నారు.

## అర్చకుల వారసత్వాన్ని పటిష్ట పరచడమే లక్ష్యం

- డి.సి.రమేష్ బాబు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన వివిధ ఆలయాల్లో సేవలందిస్తున్న అర్చకులకు వారి సర్వీసును క్రమబద్ధీకరించే విధంగా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోందని అ శాఖ ఉప కమీషనర్ డి.ఎల్.వి. రమేష్ బాబు పేర్కొన్నారు. కాకినాడలోని డిసి కార్యాలయంలో వివిధ అగమాలకు సంబంధించి అర్చక సంఘ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. ముఖ్యంగా వంశపారం పర్య అర్చకుల నమోదు ప్రక్రియలో ఇబ్బందులు వున్నాయని తెలిపారు. 43/10 రిజిస్టర్ నమోదులో ఎదురవుతున్న సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా డిసి రమేష్‌బాబు మాట్లాడుతూ అగమాల్లో నిష్ణాతులైన అర్చకులు కొత్తగా వృత్తిలోకి వచ్చే యువ అర్చకులకు ఆయా ఆగమాలు నేర్పేవిధంగా బాధ్యత తీసుకోవాలన్నారు. వంశ పారంపర్య అర్చకుల నమోదు ప్రక్రియ త్వరితగతిన పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సింగిల్ ట్రస్టీ వున్న ఆలయాల్లో ఆయా దేవాలయాలకు సంబంధించి భూములు లీజులు విషయంలో దేవాదాయ శాఖ అధికారులు సహాయం తీసుకోవాలన్నారు. 5లక్షల లోపు ఆదాయం గల ఆలయాలు సింగిల్ ట్రాస్టీలుగా తీసుకునే అర్చకులు పరిపాలనాపరమైన శిక్షణ తీసుకుంటే మెరుగైన ఫలితాలు ఉంటాయన్నారు. తన పరిధిలో గ్రీవెన్స్ పునరుద్ధరించడం జరుగుతుందన్నారు. అర్చకులకు అనేక ప్రయోజనాలు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలుచేస్తోందన్నారు. ఇటీవల కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. డి.సి. ని కలసినవారిలో శైవసంఘ రాష్ట్ర అధ్యక్షులు మురమండ రాంబాబు, వైఖానస సంఘ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు ఖండవల్లి కిరణ్ కుమార్ ఆచార్యులు, కోనసీమ జిల్లా అధ్యక్షులు సుదర్శనం వెంకట జనార్ధన ఆచార్యులు, ప్రధాన కార్యదర్శి పెద్దింటి కృష్ణమచార్యులు, కాకినాడ జిల్లా అధ్యక్షులు దివి శ్రీనివాసు, అర్చక ప్రతినిధులు దొంతుకుర్తి కాశీ విశ్వనాథం, బాదంపూడి వెంకన్న బాబు, సన్నిధరాజు సర్వేశ్వర శర్మ, చక్రవర్తుల గోపి, సుదర్శనం దొరబాబు, సుదర్శనం గోపాలకృష్ణ ఆచార్యులు, పెరూరి బుజ్జి, పెద్దింటి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన విలీన గ్రామాలను కాకినాడ పట్టణంలో కలిపేందుకు కృషి

- జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి




**కాకినాడ, మేజర్ న్యూస్ :** త్వరితగతిన విలీన గ్రామాలను కాకినాడ పట్టణంలో కలిపేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అన్నారు. కాకినాడ పట్టణం పరిధిలో 8 గ్రామాల విలీనం చేయాలని కోరుతూ ప్రముఖ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు గత నాలుగు రోజులుగా కాకినాడ కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరాహార దీక్షను బుధవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. దూసర్లపూడి రమణరాజు చేపట్టిన నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి, ఆయనతో చర్చించారు. ప్రభుత్వం దృష్టికి ఇదివరకే ఈ సమస్యను తీసుకువెళ్లడం జరిగిందని త్వరితగతిన విలీన గ్రామాలను కాకినాడ పట్టణంలో కలిపేందుకు కృషి చేస్తానన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ కాకినాడ పట్టణానికి ఆనుకుని ఉన్న తూరంగి, ఇంద్రపాలెం, చీడిగ, వకలపూడి, వలసపాకల, రమణయ్యపేట వంటి 8 గ్రామాలను కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి తీసుకువచ్చి, ఎన్నికలు నిర్వహించడంతో పాటు 2025-26 ఆర్థిక సంఘం నిధులు వెనక్కి పోకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ విలీన గ్రామాల సాధన సమితి ఆధ్వర్యంలో ప్రముఖ సామాజికవేత్త దూసర్లపూడి రమణ రాజు నిరాహారదీక్ష చేపట్టడం జరిగిందన్నారు. ఈ అంశం కోర్టు పరిధిలో సుమారుగా 14ఏళ్ళ నుంచి పెండింగ్‌లో ఉండడంతో ఈ సమస్య పరిష్కారం కాలేదన్నారు. దిని కారణంగా 8 గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహణ సాధ్యపడడం లేదన్నారు. ఈ అంశాన్ని ప్రభుత్వం, గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ప్రభుత్వ అధికారులతో చర్చించి ఈ 8 గ్రామాలను కాకినాడ పట్టణంలో విలీనం చేసేందుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జిల్లా పౌర సంబంధాల అధికారి డి.నాగార్జున, విలీన గ్రామాల సాధన సమితి సభ్యులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

- ప్రజల పక్షాన పోరాడేందుకు జగన్ మోహన్ రెడ్డి సిద్ధం... - వైకాపా జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబు
- పిఠాపురం నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి వంగా గీత విశ్వనాథ్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, పూర్తి సమయాన్ని వారి కోసం కేటాయిస్తామని ప్రజల పక్షాన పోరాడేందుకు వైకాపా పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని కాకినాడ జిల్లా వైకాపా అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు కురసాల కన్నబాబు అన్నారు. పిఠాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం స్థానిక రాజా వారి కోట లో గల రెడ్డి రాజా కళ్యాణ మండపం నందు మాజీ ఎంపీ పిఠాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వంగా గీత విశ్వనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షులు మాజీ వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వంగా గీత విశ్వనాథ్ మాట్లాడుతూ నాడు వైసిపి ప్రభుత్వం సంక్షేమం పేరుతో అనేక పథకాలను ప్రజలకు అందజేయడంలో కీలక పాత్ర పోషించిందని అర్హత ప్రామాణికంగా నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన అందించారని నేటి కూటమి ప్రభుత్వం ప్రకటించిన హామీలను ఏమాత్రం అమలు చేయకుండా గాలికి వదిలేసారని విమర్శించారు. వైయస్సార్సీపి నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబు నాయకత్వంలో ప్రజల పక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కురసాల కన్నబాబు మాట్లాడుతూజిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు జగన్మోహన్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుతూ రానున్న రోజుల్లో వైసిపి తరపున అన్ని విధాలుగా మరలా ప్రజల్లో నిలిచేందుకు నాయకులు కార్యకర్తలు అందరూ సహకారంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బుర్ర అను బాబు, గండేపల్లి బాబి, జిల్లా వైసిపి మహిళా అధ్యక్షురాలు వర్ధినిడి సుజాత, గండేటి రాము,కోప్పన శివనాథ్, మొగలి బాబ్జి, అనాలా సుదర్శన్, జవ్వాది నాయుడు, మాదిరెడ్డి దొరబాబు, మొగలి అయ్యారావు, వైకాపా కౌన్సిలర్లు ,నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు తదితర పాల్గొన్నారు.

-అత్యాచారానికి గురైన బాలిక కుటుంబానికి రూ. 5 లక్షలు అందజేత

కార్యక్రమం అనంతరం పిఠాపురం పట్టణంలో అత్యాచారానికి గురైన మైనర్ మహిళా బాలిక కుటుంబానికి 5 లక్షల రూపాయల చెక్కును అందజేశారు .పిఠాపురం కూటమి నేత భర్త చేసిన ఈ అత్యాచారం ఘటన దారుణమని వైసిపి అధిష్టానం తరపున పరిహారాన్ని అందజేశామని వంగా గీత తెలిపారు.

సూర్య
తూర్పుగోదావరి
గురువారం,
7 నవంబర్ 2024



# వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి బుధవారం ఐ.పోలవరం మండలం, గుత్తినదీవికి చెందిన కంతేటి రామకృష్ణమూర్తి, విజయలక్ష్మి దంపతులు లక్ష రూపాయల విరాళాన్ని అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం చేయించి, ఆలయ చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.



# 7, 8 తేదీలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

– ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలంలో కొండపల్లి ఫీడర్ 11 కెవి ఆర్.డి.ఎస్.ఎస్. పనుల కారణంగా 7, 8 తేదీలలో ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 33/11 కెవి ఆనూరు సబ్ స్టేషన్ పరిధిలో కొండపల్లి గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని పెద్దాపురం ఎలక్ట్రికల్ ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

# సామాజికవేత్త దూసర్లపూడి దీక్ష విరమింపజేసిన జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్

**– విలీన గ్రామాలతో కాకినాడ ఎన్నికలు నిర్వహణకు ప్రభుత్వం సిద్ధం**

**– ఉత్తర్వులు కాపీ అందజేసిన జిల్లా యంత్రాంగం**





**కాకినాడ, మేజర్‌న్యూస్ :** మూడు రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న ప్రముఖ సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు దీక్షా శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ జిల్లా అధికారులతో సందర్శించి పరామర్శించారు. పబ్లిక్ డిమాండ్‌ను గాంధేయ మార్గంలో ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చేందుకు చేసిన ప్రజాహిత ప్రయత్నాన్ని ముకుళిత హస్తాలతో అభివాదం చేసి అభినందించారు. కాకినాడలో విలీన గ్రామాలతో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు సకాలంలో జరిపించి 2025–26 ఆర్థిక సంఘం వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు వహించడానికి సంసిద్ధంగా ఉందని సంబధిత 2పేజీల ఉత్తర్వులను నిమ్మరసం అందించి నిరాహార దీక్ష విరమణ చేయించారు. సుమారు 25 నిమిషాలపాటు చర్చించారు. ముఖ్యమంత్రిని, డిప్యూటీ ముఖ్యమంత్రిని రాజధాని క్యాంప్ కార్యాలయంలో కలిసేందుకు విలీన గ్రామాల సాధన సమితి ప్రతినిధి బృందానికి ప్రభుత్వపరంగా అపాయింట్మెంట్ అవకాశం కల్పించాలని పౌర సంఘం నాయకులు కోరిన అంశాన్ని సమ్మతించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ 14 ఏళ్లుగా తూరంగి, ఇంద్రపాలెం, చీడిగ, వలసపాకల, వాకలపూడి, రమణయ్యపేట, స్వామినగరం, టీచర్స్ కాలనీ మున్నగు 8 అర్బన్ గ్రామాలు కోర్టు వ్యాజ్యాల కారణంగా ఎన్నికలకు నోచుకోలేదని, 2016 లో గెజిట్ గవర్నర్ ఆర్డినెన్సు ద్వారా విలీనం కాబడినప్పటికీ ఎన్నికల కమీషన్ నోటిఫికేషన్ 2017లో రావడం వలన దస్త్రాల ప్రక్రియ పూర్తి కాకపోవడంతో 48 డివిజన్లకే పరిమితమై ఎన్నికలు జరిగాయని, గత రెండేళ్లుగా కార్పొ రేషన్ ఎన్నికలకు ఆటంకం ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో ఇటువంటి విలీనం సమస్యలు అధికంగా వున్నందున ప్రత్యేక కార్యాచరణ చేపట్టి రెండునెలల్లో ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు చేపట్టే ఆలోచన ప్రభుత్వానికి వుందని మున్సిపల్ శాఖా మంత్రి పి.నారా యణ వెల్లడించిన అంశాలను ఉదహరించారు.

రాబోయే ఏడాది ఆర్థిక సంఘం నిధులు వచ్చే విధంగా ప్రభుత్వ ప్రక్రియలు అమలవుతాయని పేర్కొన్నారు. రమణరాజు మాట్లాడుతూ 5వ తేదీన దీక్ష చేపట్టిన వెంటనే కలెక్టర్ స్పందించి డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు తెలియజేసి దీక్షా శిబిరానికి అర్ధరాత్రి వేళ డిఆర్‌వో జె.వెంకట్రావును పంపించి చర్చలు జరపడం, ప్రభుత్వానికి పంపిన 4 పేజీల నివేదిక అందించడం, నగరానికి వచ్చిన మున్సిపల్ మంత్రి దృష్టికి విషయాన్ని తీసుకువెళ్ళడం, నేరుగా దీక్షా శిబిరానికి వచ్చి నిమ్మరసం అందించి పబ్లిక్ డిమాండ్ దీక్షను విరమింపజేయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా ప్రభుత్వ యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘీభావం తెలిపిన జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీల నాయ కులకు, ప్రజాసంఘాలకు 8 విలీన గ్రామాల ప్రజలకు, మాజీ ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలో పౌర సంఘం డెస్క్ మీటింగ్ నిర్వహించి సదస్సు నిర్వహణ విలీన గ్రామాలతో కార్పోరేషన్ ఎన్నికల ప్రక్రియ వచ్చే వరకు నిరంతర పాదయాత్ర ద్వారా ప్రజచైతన్య క్రియాశీల కార్యాచరణ చేపట్టేందుకు అన్ని వర్గాల అభిప్రాయం తీసుకుంటామని ప్రకటించారు. చింతపల్లి అజయ్ కుమార్, పెద్దింశెట్టి రామకృష్ణ, తొట్టెంపూడి రాజా, తటవర్తి సుబ్బారావు, జోగా అప్పారావు, ఎం.విజయకుమార్, భషీరుద్దీన్, హాసన్, షరీఫ్, జుత్తుక శ్రీనివాసరావు, సరగడ రాంబాబు, పెంకె నూకరాజు, ర్యాలి రవికిరణ్, మద్దు బాబ్జీ, డి.ఎన్.మూర్తి, సలాది శ్రీనివాసబాబు, దువ్వూరి సుబ్రహ్మణ్యం, చోడిపల్లి సత్య ప్రసాద్, జేడి పవన్ కుమార్, రాంభాల సతీష్, కుక్కల పోతురాజు యాదవ్, పిల్లారిశెట్టి రాజేశ్వరి, కముజు నెహ్రూ, జి.శ్రీనివాసరావు, జానపాముల నాగబాబు, రాధ, తాళ్లూరి రాజు, అహ్మద్, గుబ్బల ఆదినారాయణ, కడియాల మూర్తి, నరాల శివ, కాళ్ళ కృష్ణమోహన్, పోలాబత్తుల శ్రీనివాసరావు, ఏడుకొండలు నరసింహరావు, బలరామ మూర్తి, నాగబాబు, ఏసు, ఆనంద్, రాజారావు, రామకృష్ణారావు, శ్రీనివాస చౌదరి, మహేష్ కుమార్, చైతన్య, కాకిలేటి రవీంద్ర మున్నగు వారు పాల్గొన్నారు.

## దేవాంగ చేనేత వర్గానికి నామినేటెడ్ పదవులలో తీవ్ర అన్యాయం



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** మార్టేరు దేవంగుల కమ్యూనిటీ హాల్ నందు విలేకరుల సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ప్రసార కార్యదర్శి రోబ్బి భాస్కరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేనేత జనాభాలో 16 లక్షల జనాభా వున్న దేవాంగ చేనేత వర్గానికి నామినేటెడ్ పదవులలో తీవ్ర అన్యాయం జరిగింది. కేవలం ఒకే ఒక చేనేత వర్గానికే పదవులు ఇచ్చారు. మిగిలిన వారికీ ఒక్క నామినేటెడ్ పదవి కూడా ఇవ్వలేదు. పార్టీ పెట్టినప్పటి నుండి దేవాంగ సమాజం పార్టీకి అండగా వుంటూ పార్టీ విజయానికి కృషి చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మా పై దృష్టి సారించి నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని కోరారు.

దేవాంగులు అంటేనే 80శాతం తెలుగుదేశం కార్యకర్తలు అనే పేరు సంపాదించుకున్న దేవాంగులు ఈరోజు ఏ నామినేట్ పోస్టులకి కానీ కనబడుట లేదా ? మీరు ఇస్తున్నటువంటి చేనేత కమ్యూనిటీ కన్నా ఎక్కువ జనాభా కలిగిన దేవాంగ చేనేత కమ్యూనిటీ కూడా ఉంది అని అన్నారు. మాకు ప్రత్యేకంగా రావాల్సిన దేవాంగ కార్పొరేషన్, నామినేటెడ్ పదవుల్లో మమ్మల్ని మీరు గుర్తించుకోగలరని అన్నారు,జాతీయ చేతి వృత్తుల పార్టీ జిల్లా అధ్యక్షుడు అల్లాడ సూర్య భాస్కర్ రావు,దేవాంగ సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ బల్ల మాసరయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు అల్లాడ రామకృష్ణ, వట్టం లక్ష్మణ్, కొడవటి వీరభద్రరావు, పిచ్చుక మహేష్, అల్లాడ గిరి, మోహన్, కొడవటి వెంకటరమణ, పిచ్చుక పూర్ణ వరప్రసాద్, పాల్గొన్నారు.

## టెన్ని కాయిట్ పోటీల్లో ప్రతిభ చాటిన కానుకొల్లు విద్యార్థులు



**మండవల్లి,మేజర్‌న్యూస్:** ఉమ్మడి కృష్ణా జిల్లా ,జడ్పీహెచ్‌ఎస్ గూడూరు నందు జిల్లా స్థాయి టెన్ని కాయిట్ పోటీల్లో కానుకొల్లు విద్యార్థులు అత్యున్నత ప్రతిభ చూపించారు. సీనియర్ బాలుర విభాగంలో జి నాగ సాయి జి మోహన్ శశి సీనియర్ బాలికల విభాగంలో ఎల్ రుక్మిణి దేవి జి సౌమ్య కీర్తి జూనియర్స్ బాలుర విభాగంలో కే వంశీకృష్ణ ఎల్ నవదీప్ జూనియర్ బాలికల విభాగంలో ఎస్ కావ్యాలను రాష్ట్ర పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. మారుమూల గ్రామీణ ప్రాంతం విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే విధంగా తర్ఫీదు ఇచ్చిన పిఈటి సత్యనారాయణని పాఠశాల హెచ్‌ఎం మాధవ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని క్రీడల వల్ల అనేక లాభాలు వారికి వివరించారు. క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు గ్రామ ప్రముఖులు గ్రామస్తులు అభినందించారు. ఈ నెల 9,10 వా తేదీల్లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలు చింతలపూడి నందు జరుగుచున్నాయని వీటిల్లో ప్రతిభ చూపి ఉపాధ్యాయులకు గ్రామస్తులకు మంచి పేరు తేవాలని హెచ్‌ఎం కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థుల్ని అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీల్లో ఇంకా బాగా ఆడి మంచి పేరు తేవాలని ఆల్ ద బెస్ట్ చెప్పారు.

## వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి : ఏడిఈ అనిల్ కుమారి




**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** వరి సాగులో వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటించటం వల్ల తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొందవచ్చునని ఏడిఈ అనిల్ కుమారి అన్నారు. బుధవారంమండలం లోని రుస్తుంబాద రైతు సేవా కేంద్రాల పరిదిలో సర్పంచ్ బందెల భారతిఅధ్యక్షతనపొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఇఅనిల్ కుమారి మాట్లాడుతు వరిలో మేలైన యజమాన్య పధతులు అయిన పురుగు మందుల వాడకం,కలుపు యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కలిగించారు. వ్యవసాయ అధికారి శామ్యూల్ జాన్సన్ మాట్లాడుతు వరిలో ఎరువుల యజమాన్యం గురించి ధాన్యం కొనుగోలు కేంద్రాల గురించీ రైతులకు తెలియ చేసారు. రైతులు మాట్లాడుతు రుస్తుంబాద మురుగు కాలువ సమస్యను పరిష్కరించాలని అలానే రాయతీపై వ్యవసాయ యంత్ర పరిక రాలు,జింకు, జిప్సమ్ అందచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వి.ఎ.ఎ.శ్రీనివాస దొర ,యడ్లపల్లి అర్జునుడు, కృష్ణ నరసింహ,కంబాల వెంకన్న నాయుడు, సింగులూరి వెంకన్న నాయుడు,సిరిగినీడి వెంకట సత్య నారాయణ తధితరులు, పాల్గొన్నారు.

## 8,9 వార్డులలో 'దేశం' సభ్యత నమోదు



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :**పట్టణంలోని8,9వార్డులలో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొన్నారు. పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కొల్లు పెద్దిరాజు, జక్కం శ్రీమన్నా రాయణ,కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, సంకు భాస్కర్ నాయుడు, పెమ్మాడివెంకట శ్రీదేవి,గుని శెట్టి రామకృష్ణ,సిరిగినీడి లక్ష్మి, సుంకర లెనిన్ బాబు, కావాలి పొరపు సుబ్బు,మల్లాడి మూర్తితదితరులు పాల్గొన్నారు.

## కొత్త బస్టాండ్‌లో క్రాడిల్ రిసెప్షన్ సెంటర్ పునరుద్ధరణ

**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ,ఏలూరు వారి ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండ్ నందు క్రాడిల్ రిసెప్షన్ సెంటర్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ పునరు ద్ధించారు. ఈనెల 7వ తేదీన గర్భస్థ శిశు దినోత్సవ సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా క్రాడిల్ రిసెప్షన్ సెంటర్,చంటి బిడ్డల తల్లులు పాలిచ్చే గదులను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్న ప్రసాద్ మాట్లాడుతూ ఎవరైనా వద్దు అనుకున్న బిడ్డలను రోడ్డు ప్రక్కన, కాలవల్లోనూ,చెత్త బుట్టలలోను విడిచి పెట్టకుండా, ఇటువంటి ఉయ్యాల నందు విడిచిపెట్టాలని,అలాగే 1098 లేదా 100 మరియు 181కానీ ఫోన్ చేసి సమాచారాన్ని తెలియచేయాలని,అలా తెలియజేసిన వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని సూచించారు. అలాగే ఆ బిడ్డల రక్షణను అధికారులు తీసుకుంటారని, వారిని సంరక్షించడం లేదా చట్ట ప్రకారం దత్తత ఇవ్వడం చేస్తారని తెలియజేశారు. ఈ క్రాడిల్ రిసెప్షన్ సెంటర్లు కొత్త బస్టాండ్, గవర్నమెంట్ హాస్పిటల్ మరియు శిశు గృహ నందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ ప్రాజెక్టు డైరెక్టర్ పి పద్మావతి,డి.సి.పి ఓ సూర్యచక్రవేణి తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోందిలో పంటల భీమాపై రైతులకు అవగాహన




**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఎర్రవరం గ్రామంలో వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ అనే పథకం ద్వారా రైతులకు సంవత్సరానికి రూ.6000/- ఆర్థిక సహాయం అందిస్తుంది. ఈ పథకం లబ్దిదారులు అందరూ ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన పథకం నందు రూ.436/- (రైతుల వయసు 50 సంవత్సరాల లోపు) ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన నందు రూ.20/- (రైతుల వయసు 70 సంవత్సరాల లోపు) ఉన్నవారు ప్రీమియం చెల్లించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.2,00,000/-ప్రమాద భీమాకు అర్హులు అవుతారు అని తెలిపారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన అనే పథకం ద్వారా ఈ క్రింది పంటలకు పంట భీమా వర్తింపచేయడం జరిగింది. పంట రుణం తీసుకోని రైతులు చెల్లించవలసిన ప్రీమియం వివరాలు పంటల వారీగా వరి ఒక ఎకరానికి రూ.630/- చివరి తేదీ.31-12-2024.మినుము, పెసలు ఒక ఎకరానికి రూ.300/- చివరి తేదీ. 15-12-2024. పైన తెలిపిన పథకాల రిజిస్ట్రేషన్ కొరకు ప్రీమియం చెల్లించుటకు దగ్గరలో ఉన్న మీ సేవ ఆధార్ సెంటర్‌ని సంప్రదించగలరు.ఈ అవకాశాన్ని రైతులు అందరూ వినియోగించుకోవాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు బసా మహాలక్ష్మి ప్రసాద్, మైరాల కనకరావు, గ్రామ ఉద్యానవన సహాయకులు నానిబాబు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# అధికారులు స్పందించారు... చెత్త తరలించారు

**– " సూర్య" కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు**

**– సుభాష్ చంద్రబోస్ విగ్రహం ఎదుట డంపింగ్ యార్డ్ తరలింపు**




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం పట్టణ పరిధిలోని పోలీస్ స్టేషన్ సెంటర్ వద్ద ఉన్న స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం ఎదుట డంపింగ్ యార్డ్ గా మార్చివేసి చెత్త మరియు వ్యర్థ పదార్థాలు వేస్తూ... మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై... అనేక విమర్శలు వెలువత్తాయి. ఈ ఘటనపై "స్వాతంత్ర్య సమరయోధునికి చెత్తతో నివాళి" అనే శీర్షికన "సూర్య" పత్రికలో కథనం ప్రచురించడం జరిగింది. జరిగిన ఘటనపై మున్సిపల్ అధికారులు స్పందించారు. స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం ఎదుట డంపింగ్ యార్డ్ ను తరలించి శుభ్రం చేశారు. అధికారులు స్పందించి నేతాజీ విగ్రహం ఎదుట చెత్తను తొలగించి శుభ్రం చేయడంపై ప్రజా సంఘాల నాయకులు, పట్టణ ప్రజలు సంతోష వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు మరొకసారి పునరావృత్తం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

# సకలేశ్వరస్వామి ఆలయ పునరుద్ధరణకు చర్యలు

– దేవాదాయ ధర్మదాయ శాఖ నుండి రూ.1 కోటి పదిలక్షలు మంజూరు – దాతలు సమకూర్చినవి రూ.22 లక్షలు



పిఠాపురం, మేజర్ న్యూస్ : పిఠాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ సకలేశ్వర స్వామి ఆలయం పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని కోరుతూ... పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ ను ఆలయ పెద్దలు కలిసి విన్నవించారు. పిఠాపురంలో పురాతనమైన, విశిష్టమైన, బ్రహ్మసూత్ర శివలింగం గల పశ్చిమోజాత ఆలయం అయిన శ్రీ సకలేశ్వర స్వామి ఆలయం.... జీర్ణోదారణ పరిస్థితులలో ఉన్నందున, పునరుద్దరణ చేయాలనే సంకల్పంతో... పెద్దల సహకారంతో రూ. 22 లక్షల రూపాయలు సీజిఎఫ్ నిధుల నిమిత్తం సమీకరించి ఆలయ బ్యాంక్ ఖాతాలో వేయడం జరిగిందని ఆలయ పెద్దలు తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నుంచి 1కోటి 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఆలయ నిర్మాణ నిమిత్తం స్థపతి ప్లాన్లు తయారుచేయడం జరిగిందని, మిగిలిన పనులు త్వరితగతిన జరిగేలా... సహకారం అందించమని భక్తుల తరఫున కోరుతూ... పిఠాపురం జనసేన పార్టీ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్‌కు విన్నవించారు. వారిని మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో ఆలయ పెద్దలు కొత్త నాగేశ్వర రావు, వెంకన్నబాబు, రాజ్ కుమార్ ఉన్నారు.

## కూటమి ప్రభుత్వం 104 ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### నోడల్ ఆఫీసర్‌కి వినతిపత్రం



**కాకినాడ,మేజర్‌న్యూస్ ప్రతినిధి :** మనరాష్ట్ర 104 ఉద్యోగులను సమస్యలను పరిష్కరించి 104 వైద్య సేవలను PHC మెడికల్ ఆఫీసర్ ద్వారా వైద్య సేవలు అందించాలని తమ డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాకినాడ జిల్లా వైద్య అధికారి మరియు 104 నోడల్ ఆఫీసర్ గారికి వినతిపత్రం . అందజేశాము ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి 3 నెలలు గా వేతనాలు ఇవ్వలేదు అని కుటుంబాలను పోషించటం చాక కష్టం అవుతుంది అని వాపోయారు.104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చు తో నిర్వహించి ప్రజా దనము వృధాకాకుండా చూడాలి అని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ మరియు డి.ఈ.ఓకు జి.ఓ 7ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి. యఫ్ తిరిగి చెల్లించాలి అని 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలి అని డి.యస్సి ద్వారా నియమితులు అయిన సీనియర్ డ్రైవర్‌లను కాంట్రాక్టులో పెట్టాలి అని ఉద్యోగులకు మెడికల్ ఇన్సూరెన్స్ చేయించాలి అని ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం త్రిమూర్తులు అధ్యక్షులు పి శ్రీకాంత్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ వెంకట్రావు గారు కోశాధికారి శ్రీను గారు డివిజన్ లీడర్లు ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన పదవికి రాజీనామా చేయాలి

**– మాల సంఘాల జేఏసీ కన్వీనర్ బొంతా శ్యామ్ రవిప్రకాష్ డిమాండ్**



**కొవ్వూరు,మేజర్‌న్యూస్ :** డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్ తనపదవికి రాజీనామా చేయాలని మాల సంఘాల జేఏసీ కన్వీనర్ బొంతా శ్యామ్ రవిప్రకాష్ డిమాండ్ చేశారు. పిఠాపురంలో అయన మాట్లాడిన విధానం బాధ్యత రహిత్యముగా ఉన్నయని పేర్కొన్నారు. హెూంమంత్రి అనిత కేవలం దళిత కులానికి చెందిన వ్యక్తి అనే చులకన భావంతో మాట్లాడరని అన్నారు. రాష్టంలో శాంతి భద్రతల శాఖ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించడం జరుగుతుందని దీనిపై పవన్ కళ్యాణ్ కు కనీస అవగాహనా లేదా అని ప్రశ్నించ్చారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 164 ప్రకారం మంత్రులు మాట్లాడే ప్రతీ విషయం ఉమ్మడి భాద్యత అని బాబాసాహెబ్ అంబేద్కర్ 1928లోనే సైమన్ కమిషన్‌కి ప్రతిపాదనలు ఇస్తూ మంత్రి మండలికి ఉమ్మడి భాద్యత ఉండాలని స్పష్టచేసారని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ తన శాఖ లను దాటి మాట్లాడడం బాధాకరం అన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిని ప్రస్థావించడం అంటే ఆ రాష్ట్ర పరిస్థితులు ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశ పెడతారా?అని ప్రశ్నించారు. ఆ రాష్ట్రంలో దళితులకు, స్త్రీలకు, మైనార్టీలకు రక్షణ లేదని తెలిపారు. ఈసందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కూడ అవమనించినట్లేనని పేర్కొన్నారు.తక్షణమే ముఖ్యమంత్రి స్పందించాలని కోరారు.